neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 19 ఆదివారం, జూలై 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-


## సోనమ్ వాంగ్‌చుక్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం లేదు: వైద్యులు



సామాజిక ఉద్యమకారుడు, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ (59) చికిత్స తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని వైద్యులు తెలిపారు. 20 రోజులుగా నిరాహార దీక్ష చేయడం వల్ల ఆయన చాలా బలహీనంగా తయారయ్యారని వెల్లడించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ నిరాహార దీక్ష చేసా ఉందని, పల్స్, రక్తపోటు, ఆక్సిజన్ స్థాయిలు నిలకడగా ఉన్నాయని పేర్కొన్నారు. అయితే శరీరంలో నీటి శాతం తగ్గిన లక్షణాలు (డీహైడ్రేషన్) కనిపించాయని వెల్లడించారు.

...మిగతా 2 లో...



### స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం

## విజయవంతం

- భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం
- తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం
- అరగంటలోపే సరిదిద్ది పూరయోగాన్ని పూర్తి చేసిన షార్
- ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం
- ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట,జులై18 నీలగిరి వార్త:**

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పే 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది.

...మిగతా 2 లో...

### విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో

# ఒక చారిత్రాత్మక ఘట్టం

**హైదరాబాద్ నీలగిరి వార్త:**

పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఆర్బిటల్-క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్-1ను విజయవంతంగా పరీక్షించిన స్కైరూట్ ఏరోస్పేస్కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిషన్ ఆగమన్లో భాగంగా నిర్వహించిన విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

...మిగతా 2 లో...




## నీట్ ర్యాంకర్లను అభినందించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ నీలగిరి వార్త:**

నీట్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల (ఋ+ూఔ=జు×ూ) ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల విద్యార్థులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఉన్నతాధికారులతో కలిసి విద్యార్థులు ఎంసీఆర్హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.





...మిగతా 2 లో...

### టీ-హబ్ బేబీ 'స్కైరూట్'

# చరిత్ర సృష్టించింది

- శ్రీహరికోట నుంచి రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించిన స్కైరూట్
- టీహబ్ నుంచే స్కైరూట్ పురుడు పోసుకుందన్న కేటీఆర్
- ఆ సంస్థ ఇప్పుడు గ్లోబల్ స్థాయికి ఎదగడం అందరికి స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

హైదరాబాద్ సరూర్ నగర్ వేదికగా జరిగిన 'యువ సంగ్రామ సదస్సు'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ నమోదైన కీలక అంతరిక్ష విజయాన్ని పంచుకున్నారు.






## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామన్న కోమటిరెడ్డి
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని వ్యాఖ్య
- పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్న మంత్రి

తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు.

...మిగతా 2 లో...



## ఆయిల్ పామ్ కోసం ఏకమవుదాం

**హైదరాబాద్,జూలై18నీలగిరి వార్త:**

కేంద్రంపై ఉమ్మడిగా ఒత్తిడికి దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశులకు భారీ నష్టం వాటిల్లుతోందని మంత్రి తెలిపారు. దేశ ఆరుం ల స్వయం సమృద్ధి లక్ష్యానికి రైతుల రక్షణ కీలకమన్నారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు కలిసిరావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.



# స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన పక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్ఫ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది. ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి..






## డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్..

జమ్మికుంట, నీలగిరి వార్త: జూలై 18..

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13, 14, వార్డులలో గత రెండు నెలల నుండి నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) వార్డులలో చేతబడి, బాణామతి జరుగుతుందని కీడు సోకిందని వార్డ్ ప్రజలందరూ పట్టణం విడిచి జమ్మికుంట పట్టణ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం పట్టణంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం శనివారం రోజున డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్, సారధ్యంలో ఆబాది జమ్మికుంట 13, 14, వార్డులలో గడపగడపకు చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరిచి అవగాహన చేశారు.వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వార్డ్ కూడలి వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్, మున్సిపల్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ లతోపాటు డాక్టర్ సంధ్యారాణి,, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సదానందం సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు సరళ,మంజుల,రాధ,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశా కార్యకర్తలు,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సర్పంచుల ఫోరం డివిజన్ అధ్యక్షుడు బాపుకు సన్మానం.

నీలగిరి వార్త:

సర్పంచుల ఫోరమ్ కాటారం డివిజన్ అధ్యక్షులుగా నియమితులైన కొండగొర్ల బాపును మహా ముత్తారం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగజాల అశోక్ కుమార్,ముక్కెర రాజమల్లు గౌడ్, సుజాత, జాటోత్ వంశీ, రవీందర్ గడ్డం రాజబాపు, అనుప వెంకటయ్య, నజీర్ ఖాన్, తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మోత్కూరి రవి, మారుపాక రాజేంద్రప్రసాద్, లింగమళ్ల రాజయ్య, కలవచర్ల రజాకర్, మంతెన వెంకటేష్, చిడం రాజేందర్, హట్కర్ రాకేష్,సర్పంచులు, రాజు నాయక్, ఎన్నం సునీత నరేష్, రామినేని పూజిత కృష్ణంరాజు, చిక్కింటి లక్ష్మి, మార్కా బాపు, చిడంబాబు, జాడి సడవలి, బోలెడ్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు..



# ఆసిఫాబాద్ గిరిజన అభివృద్ధి అధికారిగా జాదవ్ అంబాజీనాయక్

నీలగిరి వార్త:

ఆసిఫాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా జాదవ్ అంబాజీనాయక్ శనివారం బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు తీసుకున్న తరువాత జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసి పూలగుత్తి అందజేశారు.జిల్లాలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.



# తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం ఏర్పాటు చేయాలని వినతి

## మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ కౌన్సిలర్ల వినతిపత్రం

## ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ నాయకులకు తగిన గౌరవం కల్పించాలని డిమాండ్

నీలగిరి వార్త:

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ ప్రజాప్రతినిధులు శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మున్సిగా ప్రముఖ స్థానంలో ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ కౌన్సిలర్లు చందా అశోక్ యాదవ్, బొల్లెం సత్యనారాయణ, మన్నె స్వామి పాల్గొని వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# వరుణ దేవుని కోసం ప్రత్యేక పూజలు

నీలగిరి వార్త:

కొడిమ్యాల మండల లో వరుణ దేవుని కటాక్షం కొరకు స్థానిక వెంకటేశ్వర ఆలయంలో రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో కప్పతల్లి ఆటలు ఆడుతూ ఒకరిపై ఒకరు నీళ్లు పోసుకున్నారు. స్థానిక మజీద్ లో ముస్లింలు ప్రత్యేక ప్రార్తనలు చేశారు.



# విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్కు చెందిన స్పేస్-టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం దేశం అంతరిక్ష సాంకేతిక రంగంలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. అంతరిక్ష అన్వేషణలో భారత యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే ఘనత స్కైరూట్కు దక్కిందని ప్రశంసించారు. ఈ ఏడాది ఏప్రిల్లో శంషాబాద్లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్లో ఉన్న స్కైరూట్ ఏరోస్పేస్ మ్యాక్స్-క్యూ క్యాంపస్ను సందర్శించిన సందర్భంగా, మిషన్ ఆగమన్ ప్రయోగ కార్యక్రమానికి ముందు విక్రమ్-1 ఫ్లైట్ హార్డ్వేర్ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రానికి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తు చేశారు. విక్రమ్-1 విజయవంతమైన టెస్ట్ ఫ్లైట్ తెలంగాణను ప్రపంచ స్థాయి ఏరోస్పేస్, స్పేస్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశలో మరో కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ విజయం ద్వారా ఏరోస్పేస్ ఆవిష్కరణలు, అధునాతన తయారీ రంగం, తదుపరి తరం అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణ అనువైన గమ్యస్థానంగా మరింత బలపడిందని ముఖ్యమంత్రి తెలిపారు. స్కైరూట్ వంటి సంస్థల విజయాలు రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతలో శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంపొందించి, భావితర ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిస్తాయని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు

# టీ-హబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది

మొదటిపేజీ తరువాయి

దేశంలోనే తొలిసారిగా శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత రికార్డు సృష్టించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ మరెక్కడో కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'టీ-హబ్' వేదికగానే పురుడు పోసుకుందని గర్వంగా ప్రకటించారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయిన తరుణంలో... దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఘనత స్కైరూట్ కంపెనీకే దక్కుతుందని కేటీఆర్ కొనియాడారు. మన హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా స్టార్టప్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన ఒక సంస్థ, ఇవాళ ప్రపంచ స్థాయిలో దేశం గర్వించేలా ఎదగడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.శ్రీహరికోట సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం అత్యంత విజయవంతంగా ముగిసిందని కేటీఆర్ తెలిపారు. ఈ చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించిన స్కైరూట్ టీమ్‌కు సభకు హాజరైన నిరుద్యోగ యువత, విద్యార్థులంతా చప్పట్లతో ఘనంగా అభినందనలు తెలపాలని అన్నారు.మరోవైపు, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో సహకారంతో ప్రైవేట్ రంగానికి చెందిన తొలి దేశీయ రాకెట్ ప్రయోగం సక్సెస్ కావడంతో... అటు ఇస్రో సైంటిస్టులతో పాటు ఇటు స్కైరూట్ కంట్రోల్ సెంటర్‌లోనూ పండుగ వాతావరణం నెలకొంది.

# రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

# సోనమ్ వాంగ్‌చుక్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం లేదు: వైద్యులు

మొదటిపేజీ తరువాయి

వైద్యులు ఇంట్రావీనస్ ఫ్లూయిడ్స్ (ఐవీ ద్రవాలు), ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్‌తో పాటు అవసరమైన మందులు తీసుకోవాలని సూచించారు. కానీ వాటన్నింటినీ వాంగ్‌చుక్ తిరస్కరించినట్టు ఆసుపత్రి తెలిపింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చికిత్స తీసుకోవాలని వైద్యులు కౌన్సెలింగ్ చేస్తున్నట్టు వెల్లడించింది.ఆసుపత్రిలో చేర్చిన కొద్దిసేపటికే వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జే ఆంగ్మో స్పందించారు. తన అనుమతి లేకుండా ఎలాంటి చికిత్స చేయొద్దని కోరారు. వైద్య చికిత్స విషయంలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ ఆయనను డిశ్చార్జ్ చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలోనూ ఆయన దీక్ష కొనసాగిస్తున్నారని తెలిపారు.

# గోదావరి నదిలో వేటకెళ్లి ఐదుగురు మృతిపై సీఎం చంద్రబాబు విచారం

నీలగిరి వార్త:

పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారన్న విషయంపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి వివరావాత పడినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఐదుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలవరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు.

# సంపాదకీయం

## కాళేశ్వరం...ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !

దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాలపాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరిం చాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్దరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷–రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది.ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్హౌస్ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకు పోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమీషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్డిఎస్ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్కు ఆక్సిజన్ నింపుతోంది.

# నాగర్కర్నూల్ జిల్లాలో బైక్ దొంగల అంతర్-జిల్లా ముఠా గుట్టురట్టు





**నీలగిరి వార్త:**

నాగర్కర్నూల్--బిజినేపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్ విజయవం తం.నిందితుల నుంచి మొత్తం 52 మోటార్ సైకిళ్లు స్వాధీనం. వాహన తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని బైక్తో వచ్చిన నిందితులు అరెస్ట్. జోంగం యాదయ్య, కృష్ణ రాజు అలియాస్ శివకు మార్, చరణ్ కుమార్ అలియాస్ శరత్ అరెస్ట్ ప్రధాన సూత్రధారి సంతోష్ నాయక్ ప్రస్తుతం మహబూబ్నగర్ జైలు లో ఉన్నట్లు వెల్లడి పల్సర్, షైన్, యూని కార్న్ తదితర ఖరీదైన బైకులను లక్ష్యం గా చేసుకున్న ముఠా. మహబూ బ్నగర్ నుంచి 20, సైబరాబాద్ నుంచి 14 బైకులు రికవరీ. హైదరాబాద్ నుంచి 4, వనపర్తి నుంచి 3, యాదాద్రి నుంచి 3 బైకులు స్వాధీనం నాగర్కర్నూల్, బిజినే పల్లి పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి కూడా దొంగిలించిన బైకుల రికవరీ మంగానూర్ గ్రామంలోనే 36 దొంగ బైకులు విక్రయించినట్లు గుర్తింపు తక్కువ ధరలకు గ్రామాల్లో దొంగ బైకుల విక్రయం కొనుగోలుదారుల వివరాలు సేకరించిన పోలీసులు దొంగ బైకులు కొనుగోలు చేసిన వారిపైనా కేసులు నమోదు చేయనున్న పోలీసులు. దొంగిలించిన వాహనాలను కొనడం, అమ్మడం కూడా చట్టరీత్యా నేరమే: ఎస్పీ. వాహనం చోరీ అయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచన.కేసును ఛేదించిన నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐలు గోవర్ధన్, బిజినాపల్లి ఎస్సై శంషుద్దీన్, భీముడు, వెంకటేష్ , ప్రవీ ణ్,రమేష్ పాటు పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ

**--2026 ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి**

**రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ హరి చందన**

**ఐదు జిల్లాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ పురోగతిపై సమీక్ష**

**నీలగిరి వార్త:**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ––2026 (Special Intensive Revision--2026) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, తెలంగాణ రాష్ట్ర స్కిల్, హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ (SHAKTI) శాఖ కార్యదర్శి శ్రీమతి హరి చందన దాసరి, అధికారులను ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై శనివారం జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, స్వీకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శ కంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయా లని సూచించారు. భారత ఎన్నికల సం ఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలప ట్టికను కచ్చితంగా పాటిస్తూ కార్యక్ర మాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా హరి చందన దాసరి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ పై ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు ఎందుకు దరఖాస్తు సమర్పించాలి, ఎప్పుడు, ఎక్కడ, ఎలా సమర్పించాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, తరచుగా అడిగే ప్రశ్నలకు (FAQ) సమాధానాలు వంటి సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. శాశ్వతంగా నివాసం మారిన వారు, వలస వెళ్లిన వారు, ఓటరు జాబితాలో మార్పులు చేయించుకోవాల్సిన వారు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు సరైన సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (=WAS), గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్ర మాలు నిర్వహించి, ఒక్క అర్హుడైన ఓట రు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చూడాలని పేర్కొన్నా రు.జిల్లా అధికారులు ప్రతిరోజూ కార్యక్ర మ పురోగతిని పోలింగ్ కేంద్రాల వారీగా విశ్లేషిస్తూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు .అదేవిధంగా రాజకీయ పార్టీల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాలో సర్ ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ ప్రక్రి య పూర్తి అయిందని, డిజిటలై జేషన్ 72 శాతం పూర్తి చేసినట్లు తెలిపా రు.మిగిలిన డిజిలైజేన్ ప్రక్రియ సకాలం లో పూర్తి చేయుటకు చర్యలు తీకుంటా మని స్పష్టం చేశారు. పర్యవేక్షణకు. నియోజక వర్గ స్థాయిలో ఆర్డిఓ, మండల స్థాయిలో తహసీల్దార్లు, మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఐదు జిల్లాల కలెక్టర్ లు, అదనపు కలెక్టర్ లు పాల్గొన్నారు..




# నాగర్కర్నూల్ లో నూతన సబ్రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన.

జిల్లా పరిషత్ కార్యాలయం వెనుక ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్. అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్డీవో అర్చనతో కలిసి స్థలాన్ని సందర్శించిన కలెక్టర్. భూమి విస్తీర్ణం, సరిహద్దులు, రహదారి అనుసంధానం, ప్రజలకు రాకపోకల సౌలభ్యంపై సమీక్ష. భవిష్యత్ విస్తరణ అవకాశాలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చ. స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపాలని నాగర్కర్నూల్ తహసిల్దార్కు ఆదేశం. సాంకేతిక అనుమతులు, భూమి రికార్డులు, పరిపాలనా ప్రక్రియలు జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచన.

ఆధునిక సౌకర్యాలతో సబ్రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మించాలని కలెక్టర్ ఆదేశం.

ప్రత్యేక భవనం ఏర్పాటుతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగవంతం, పారదర్శకంగా అందనున్నట్లు కలెక్టర్ వెల్లడి. ప్రజలకు ఒకే చోట అన్ని రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు.



# తాగునీటిని పొదుపుగా వినియోగించాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

తాగునీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించి నీటి ఆవశ్యకతను తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి అన్నారు. పురపాలక సంఘం విజ్ఞప్తి చేస్తోంది.ప్రస్తుతం నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. అవసరమైన మేరకే నీటిని వినియోగించడం, కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచకపోవడం, ఇంటి పైపులు, ట్యాపులలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించడం, వర్షపు నీటి సంరక్షణ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్)ను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా నీటిని ఆదా చేయవచ్చు.అలాగే తాగునీటిని వాహనాలు కడగడానికి, రోడ్లపై చల్లడానికి లేదా ఇతర అవసరం లేని పనులకు ఉపయోగించకుండా ప్రజలు సహకరించాలి. నీటి వృథాను అరికట్టడం ద్వారా భావితరాలకు నీటి వనరులను పరిరక్షించగలము.ప్రతి నీటి బొట్టు అమూల్యమైనది నీటిని ఆదా చేయండి అంటూ అవగాహన కల్పించారు.నీటి సంరక్షణ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని పురపాలక సంఘానికి సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, ఆర్పో రాకేష్ ,మున్సిపల్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన నాగవరం శ్రీనివాసరావు సౌజన్య దంపతులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని అత్యంత సుందరంగా నిర్మితమవుతున్నటువంటి గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ సీఈవో నాగవరం శ్రీనివాసరావు సౌజన్య దంపతులు శనివారం సందర్శించి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదం అందించారు . ఈ సందర్భంగా ఆలయ ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ అమ్మవారి కి ధరింపజేసిన చీరను నాగవరం శ్రీనివాసరావు సౌజన్య దంపతులకు అందించారు. దేవాలయాన్ని సందర్శించిన నాగవరం శ్రీనివాసరావు సౌజన్యలు మాట్లాడుతూ దేవాలయం అద్భుతంగా నిర్మితమవుతుందని భవిష్యత్తులో సైతం దేవాలయం అతిపెద్ద దేవాలయంగా రూపాంతరం చెందుతుందని తాము సైతం తిరిగి దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో సందర్శిస్తానని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం చూసినట్లుగా ఉందని తెలిపారు.



# మండల కార్యాలయం మద్దిరాల గ్రామ పరిధిలోని నిర్మించారు స్థానికుల డిమాండ్

**మద్దిరాల నీలగిరి వార్త జూలై 19**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మండల కార్యాలయం మద్దిరాల గ్రామ పరిధిలోని నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శనివారం మద్దిరాల గ్రామ పేరుతో ఏర్పడిన మండల పరిపాలనా కార్యాలయం (తహసిల్దార్ కా ర్యాలయం) కూడా మద్దిరాల గ్రామ పరిధిలో నే నిర్వహించాలని స్తానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు గోరెంట్ల గ్రామ శివా రులో కార్యాలాన్ని నిర్మించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పున: ప్రిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మద్దిరాల గ్రామ పరిధిలోనే కార్యాలయ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాము స్థానికుల అభిప్రాయం ప్రకారం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మద్దిరాల మండలం ఏర్పాటు చేయబడింది అయితే ప్రస్తుతం గోరంట్ల గ్రామ శివారులో మండల కార్యాలయాన్ని ఏర్పాటు చేసే యోచన జరుగుతోందనీ వారు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా గోరంట్ల గ్రామానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి.తన వ్యాపార ప్రయోజనాల కోసం కార్యాలయం అక్కడే నిర్మించేలా ప్రయత్నాలు చేస్తున్నాడని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు ఇందుకోసం ఉచితంగా స్థలం కేటాయిస్తానని ప్రతిపాదించినట్లు కొంతమంది రాజకీయ నాయకులతో కుమ్మక్కై ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళుతున్నప్పుడు ఆరు ఆరోపించారు మరోవైపు మద్దిరాల మండలం లోని మద్దిరాల ఎక్స్ రోడ్ సెంటర్ వద్ద సర్వే నెంబర్లు 377 - 432-445 - 446 పరిధిలో సుమారు 18 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని స్థానికులు చెబుతున్నారు ఆ ప్రభుత్వ భూమిని వినియోగించకుండా వేరే ప్రాంతాన్ని ఎంపిక చేయడం సరైన నిర్ణయం కాదని వారు అభిప్రాయపడుతున్నారు.




# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మద్దిరాల నీలగిరి వార్త జూలై 19**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శనివారం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి 61వ పుట్టినరోజు వేడుకలు మద్దిరాల మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచా పేల్చిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు జగదీశ్వర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఉద్యమ వీరుడికి దేవుడు ఆయురారోగ్యాల నిచ్చి భవిష్యత్తులో ఉన్నత రాజకీయ పదవులు వచ్చే విధంగా ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మద్దిరాల గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డానం మధుసూదన్ గ్రామ సర్పంచ్ రాంపాక నాగరాజు మాజీ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి జిలకర చంద్రమౌళి శ్రావణ్ కుమార్ దండే సుధాకర్ కొలగాని వెంకన్న పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు ఈనెల 20న వేలం పాట

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 20న సోమవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. స్థానిక ఐబీ వద్ద గల ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఎక్సైజ్ సిఐ సూచించారు.



# ఆషాఢంలో గోరింటాకు ఎందుకు పెట్టుకుంటారు? తెలుసా...?

**నీలగిరి వార్త:**

గోరింటాకు అంటే మహిళలకు ఎంతో ఇష్టం. చిన్నారుల నుంచి బామ్మల వరకు అందరినీ అలరించే సహజ అలంకారం ఇది. పండుగలు, శుభకార్యాలు, ముఖ్యంగా ఆషాఢ మాసం వచ్చిందంటే గోరింటాకు పెట్టుకోవడం మన తెలుగు సంప్రదా యంలో ఒక ప్రత్యేక ఆచారం.పూర్వం ప్రతి ఇంటి పెరట్లో గోరింటాకు చెట్టు ఉండేది. తాజా ఆకులను చింతపండు, పటిక, కుండపెంకు వంటి పదార్థాల తో కలిపి రుబ్బి చేతులకు, కాళ్లకు పెట్టుకునేవారు. అది కేవలం అందం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా.ఆరోగ్యపరంగా గోరి ంటాకు ప్రయోజనా లు:శరీర ంలోని అధిక వేడిని తగ్గించడంలో సహాయప డుతుంది.వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది.కాలి వేళ్ల సందుల్లో పగుళ్లు, మడమలు పగలడం వంటి ఇబ్బందులను తగ్గించడంలో ఉపయోగపడుతుంది.గోళ్ల చుట్టూ వచ్చే కొన్ని ఇబ్బందులను తగ్గించడంలో సహాయపడుతుందని సంప్రదాయంగా నమ్ముతారు .చల్లదనాన్ని కలిగించి శరీరానికి హాయినిస్తుంది.అందుకే మన పెద్దలు ఆషాఢం, అట్లతద్ది, ఉండ్రాళ్ల తద్ది వంటి సందర్భాల్లో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా రూపొందించారు. సంప్రదాయం రూపంలో ఆరోగ్యాన్ని కాపాడే మంచి అలవాటును అందించారు. గోరింటాకు ఎర్రగా పండితే శుభం, సౌభాగ్యం కలుగుతుందని పెద్దలు చెప్పే విశ్వాసం కూడా మన సంస్కృతిలో భాగమే.ఈ ఆషాఢంలో... అందంతో పాటు ఆరోగ్యాన్ని కూడా అందించే గోరింటాకుతో మీ అరచేతులను నింపుకోండి. మన సంప్రదాయాన్ని, ప్రకృతి ప్రసాదించిన ఈ ఔషధ గుణాలున్న వరాన్ని ప్రేమతో ఆదరించండి.



# ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను పరామర్శించిన టీవీ రామారావు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను వారి స్వగృహం కిర్లంపూడి లో శనివారం కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు పరామర్శించారు. కల్లూరి సుబ్రహ్మణ్యం, కాపు నాయకులు నామన చిన్న బూరయ్య రాగు వీర్రాజు ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీవీ రామారావు మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం తన జీవితాంతం ఒక నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యలపై, ముఖ్యంగా కాపు సామాజిక వర్గం పక్షాన పోరాటం చేశారని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ఆయన చేపట్టిన ఉద్యమాలు, సామాజిక మార్పు కోసం ఆయన చూపిన తెగువ ఎందరికో ఆదర్శమని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకుండా, తను నమ్మిన సిద్ధాంతాల కోసం తుది వరకు పోరాడిన ధీశాలి అని రామారావు గుర్తుచేసుకున్నారు. ముద్రగడ మరణం రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా, సామాజిక ఉద్యమాల చరిత్రలో ఒక శకాన్ని ముగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని రామారావు అన్నారు.



# ప్రతిభకు పట్టం 'షైనింగ్ స్టార్'గా మాంటిస్సోరి విద్యార్థిని సంజన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న 'షైనింగ్ స్టార్స్' అవార్డుకు తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థిని ఎంపికై, పాఠశాల కీర్తిని చాటిచెప్పారు. వరుసగా రెండో ఏడాది కూడా మాంటిస్సోరి విద్యార్థులు ఈ అవార్డును దక్కించుకోవడం విశేషం.ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ వి.వి. అనీష్ వివరాలను వెల్లడించారు. 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, 578 మార్కులుసాధించిన కత్తిరి సంజన ఈ అవార్డుకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. విద్యార్థిని ప్రతిభను గుర్తించి, ప్రభుత్వం ఈ నెల 20న ప్రత్యేకంగా 'షైనింగ్ స్టార్' పురస్కారంతో సత్కరించనుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని సంజనను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. కఠిన శ్రమ, పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని సంజన నిరూపించిందని పాఠశాల సిబ్బంది కొనియాడారు.

# అరటి పీచుతో అదనపు ఆదాయం రైతులకు సువర్ణావకాశం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలోని మలకపల్లిలో అరటి రైతుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. అరటి గెలలు కోసిన తర్వాత వ్యర్థంగా పడి ఉండే అరటి బొంతల నుండి పీచు తీయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు అడుగులు వేయాలని ఉద్యానవన శాఖ అధికారులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ, పొలాల్లో వ్యర్థాలుగా పడేసే అరటి బొంతల వల్ల ఫంగస్, బ్యాక్టీరియా చేరి తదుపరి పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, అదే పీచును సేకరిస్తే రైతులకు అదనపు ఆదాయంతో పాటు భూమికి రక్షణ ఉంటుందని వివరించారు. ఎం.ఐ.డి.హెచ్ పథకం కింద బనానా ఫైబర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం 35 శాతం రాయితీని అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా డి.హెచ్.ఓ, పి.డి ఏపిఎం ఐపి అడపా దుర్గేష్ మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్లో భాగంగా ఏర్పాటు చేసే ఈ పరిశ్రమలకు 90 శాతం వరకు బ్యాంకు రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన శాఖ అధికారి పి. లావణ్య ప్రస్తుత పథకాల గురించి రైతులకు తెలియజేశారు , ఈ కార్యక్రమం లో పి.డి డి.ఆర్ డి.ఏ సీబీ నగేష్, పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్ ది రాజ్, ముంబై ఇన్వెస్టర్ నికిలేష్, మలకపల్లి సొసైటీ చైర్మన్ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ సర్పంచ్ మద్దిపాటి ప్రకాశరావు, మేకల శ్రీనివాసరావు, మద్దిపాటి రామారావు, మద్దూకూరి శ్రీనివాసరావు, ముళ్ళపూడి కాశీ విశ్వనాధం, హార్టికల్చర్ అసిస్టెంట్ విద్యా సాగర్, అగ్రికల్చర్ సిబ్బంది సి.ఎచ్. మోహన్, ఆశీఫా, రూప, లావణ్య, రైతులు పాల్గొన్నారు.



# వచ్చేసారి 50వెళ్ల మెజార్టీతో మనోహర్ రెడ్డిని గెలుపించాలి











### -మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు

**తాండూరు, జూలై 18:**

తాండూరు అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మనోహర్ రెడ్డిని వచ్చేసారి 50వెళ్ల మెజార్టీతో గెలుపించాలని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబులు అన్నారు. శనివారం తాండూర్ నియోజక వర్గంలో 290 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలు, బలోపేతం చేయడానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీలతో కలిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కందనెల్లి జెపిఆర్ గార్డెన్ లో జరిగిన సభలో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు రోడ్ల అభివృద్ధికి గాను 900 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాల నిమిత్తం అత్యధిక నిధులను కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తాండూరు నియోజకవర్గానికి 290 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రోడ్ల సౌకర్యం మెరుగ్గా ఉంటే పరిశ్రమలు, వ్యాపారాలు వృద్ధి చెందుతాయని అలాగే ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆయన అన్నారు. మంజూరు అయిన పనులు వెంటనే చేపడతామని ఆయన అన్నారు. ప్రజా పాలన లో భాగంగా 30 మాసాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. 500 రూపాయలు సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే 900 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆ నీ సందర్భంగా తెలిపారు.కోర్టు కేసు పరిష్కారం అయిన వెంటనే 94 కోట్ల వ్యయంతో రైల్వే ఓవర్ వే బ్రిడ్జి పనులను 18 వారాల్లో చేపడతామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 261 కోట్ల వ్యయంతో ప్రధాన రహదారులను నిర్మించేందుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రవాణా వ్యవస్థ మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు. కాగ్నా నదిలో మురుగునీరు కలవకుండా 30 కోట్లను మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయలను మాఫీని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రూప్-1, గ్రూప్-2 తదితర పరీక్షలు నిర్వహించి 70 వేల మందికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడని మంద తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూనే ఉదయం అల్పాహారం సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. తాండూర్ మున్సిపల్ పరిధిలో 571 మంది అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. అంతర్గత మురుగు కాలువల సమస్యలపై ప్రణాళికలు సిద్ధం చేస్తే అనుమతులు ఇప్పిస్తామని మంత్రి అన్నారు. శాసన మండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కృషి చేస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేయబడుతుందన్నారు. వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చారని, రోడ్ల అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. కర్ణాటక సరిహద్దు రోడ్లకు నిధులను కేటాయించి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అధిక నిధులను తీసుకురావడం జరుగుతుందన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం 75 కోట్ల వ్యయంతో ఏటీసీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గత సంవత్సరం 165 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. బషీరాబాద్ రోడ్ల అభివృద్ధియే కాకుండా 30 పడకల ఆసుపత్రి, జూనియర్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ.వెంకటాచారి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, ఆర్డీఓ అనిత, ఆర్ అండ్ బి ఎస్.ఇ వసంత నాయక్, ఆర్య వైశ్య కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, తాండూరు పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజ్, మహిపాల్ రెడ్డి, కందనెల్లి సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ సి ఐ జయరామ్ డి ఐ విజయ్ నాయక్ లని మర్యాద పూర్వకంగా కలిసిన నడిగడ్డ తండా కమిటీ.

**మియాపూర్ నీలగిరి వార్త .**

మియాపూర్ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి ఐ. ఆర్ జయరామ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ విజయ్ నాయక్ లని గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శాలువతో సత్కరించి, పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులుఅధ్యక్షులు సభావత్ హన్మ నాయక్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ గౌరవ అధ్యక్షులు రెడ్యా నాయక్ ఉపాధ్యక్షులు నాయిని రత్న కుమార్ కోశాధికారులు ఎస్. దేవా నయక్, మాదిరిలేటికమిటీ సభ్యులు తిరుపతి రాథోడ్, వడ్త్యా క్రిష్ణ నాయక్, అంగోత్ మోతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## సర్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్రమంలో పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించారు.సర్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయి ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని లేదా వివరాలను సవరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ మోహన్ రావు, నాగరాజ్ యాదవ్, సన్నీ యాదవ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్ సాయి, మల్లికార్జున్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్‌లో ఆర్.ఎస్. బ్రదర్స్ వారి 19వ షోరూం ప్రారంభోత్సవం





**హైదరాబాద్, నీలగిరి వార్త (జూలై 18):**

దేశ వ్యాప్తంగా వినియోగదారుల విశ్వసనీయతను చూరగొన్న సంస్థలలో ఒకటిగా పేరు పొందిన ఆర్.ఎస్. బ్రదర్స్ తన బ్రాండ్‌ను మరింతగా విస్తరించేలా ముందడుగు వేస్తూ, అందులో భాగంగా తమ 19వ షోరూమ్‌ను జులై 18నాడు బోడుప్పల్, పీర్జాదిగూడ పిల్లర్ నెంబర్ 93 & 94 వద్ద శుభారంభం చేసుకొంది. విశ్వనగరంలో భాగంగా అభివృద్ధి చెందుతున్న బోడుప్పల్ లోని షాపింగ్ ప్రియులకు కనువిందు చేసే ఈ షోరూమ్‌ను ప్రముఖ వెండితెర జంట అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల చే శుభారంభం చేయడం విశేషం! ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ, అటు సంప్రదాయాల్ని, ఇటు ఆధునిక పోకడలనూ సరిసమానంగా ప్రతిబింబించేలా వస్త్ర వైవిధ్యాన్ని అందించడంలో ఆర్.ఎస్ బ్రదర్స్ అగ్రశ్రేణి బ్రాండ్‌గా వినియోగదారుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకుందని అన్నారు. దీనికి నిదర్శనంగా బోడుప్పల్ లోని 19వ షోరూమ్ అంటూ ఇందులోని ప్రత్యేకతలను నాగ చైతన్య కొనియాడారు.షోరూమ్ లోని వివిధ విభాగాల్ని సందర్శించిన శోభిత ధూళిపాళ కుటుంబంలోని వివిధ వయసుల వారి అభిరుచుల్ని, దృష్టిలో ఉంచుకుని - వివాహాది శుభకార్యాలకు, ఇతర పర్వదినాలకు అచ్చంగా సరిపోయే వస్త్రాలని బోడుప్పల్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్.ఎస్. బ్రదర్స్‌ను అభినందించారు. సరికొత్త ట్రెండ్స్‌ను ప్రతిబింబించే వస్త్రాలు ఈ షోరూమ్‌లో ఉన్నాయని ప్రశంసించారామె .వస్త్ర వ్యాపారానికి సరికొత్త నిర్వచనం పలికిన ప్రముఖ దార్శనికులు పి. వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. రాజమౌళి, ప్రసాదరావు, స్వర్గీయ పి. సత్యనారాయణలు నెలకొల్పిన ఆర్.ఎస్.బ్రదర్స్ రీటైల్ ప్రపంచంలో ఒక ప్రత్యేక బ్రాండ్‌గా అవతరించింది. సంప్రదాయాన్ని, ఆధునికతనూ కలగలిపి సరసమైన ధరలలో, నాణ్యతను ప్రతిబింబిస్తూ, సరికొత్త ఫ్యాషన్సు ప్రవేశపెట్టడంలో సరిసాటిలేని అగ్రశ్రేణి సంస్థగా పేరుపొందింది. ఈ సందర్భంగా పి.వెంకటేశ్వర్లు (ఫౌండర్ & చైర్మన్ ) మాట్లాడుతూ, "మా 19వ షోరూమ్ బోడుప్పల్ లో నెలకొల్పడం మాకెంతో ఆనందంగానూ గర్వకారణంగానూ ఉంది. దశాబ్దాల వ్యవధిలో వైవిధ్య భరితమైన వస్త్రాలను అందించే సంస్థగా మాకు లభించిన ఖ్యాతిని మేము కొత్తగా నెలకొల్పే ప్రతీ షోరూమ్ ద్వారా మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తాము. బోడుప్పల్ వాసుల అభిరుచుల్ని ప్రతిబింబించే వెరైటీలను ఒకే చోట సమకూర్చేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాము" అన్నారు. ఎస్. రాజమౌళి (ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్) తన ప్రసంగంలో "బోడుప్పల్ షోరూమ్ ద్వారా వస్త్ర నాణ్యతనూ, వైవిధ్యానీ మరో స్థాయికి తీసుకువెళ్లామని సవినయంగా చెబుతున్నాము. ఆషాఢ, శ్రావణ మాసాలలో శుభసందర్భాలకు అనువైన వస్త్రాలు అందమైన లేటెస్ట్ డిజైన్లలో బోడుప్పల్, ఈ పరిసర ప్రాంతాల వారికి ఇక్కడ అందుబాటులో ఉన్నాయి" అన్నారు. టి. ప్రసాద రావు (ఫౌండర్ & హోల్-టైం డైరెక్టర్) మాట్లాడుతూ "ఒకప్పుడు శివారు ప్రాంతంగా ఉన్న బోడుప్పల్ ఇప్పుడు మహానగరంలో భాగం కావడం ఒక చరిత్ర కాగా, ఆ చరిత్రను సుసంపన్నం చేసేలా ఇక్కడ మా షోరూమ్‌ను నెలకొల్పడం వినూత్న చరిత్ర కాగలదని మా నమ్మకం. ఈ ప్రాంతం వారి అభిరుచులకు దర్పణం పట్టే అనేక రకాలు మా షోరూమ్‌లో కొలువుదీరి ఉన్నాయి. బోడుప్పల్ వాసులు వీటిని కొనుగోలు చేయడం ద్వారా సరికొత్త ఫ్యాషన్‌లను సొంతం చేసుకోగలరని మా గట్టి నమ్మకం" అన్నారు.నిర్వాహకులు మాటల్ని నిజం చేస్తూ పీర్జాది గూడ, పిల్లర్ నంబర్ 93, 94 వద్ద జులై 18నాడు శుభారంభం చేసుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్ వారి 19వ షోరూమ్‌లో ఆషాఢ, శ్రావణ మాసాల్లో వచ్చే పవిత్ర పర్వదినాలకు, వివాహాది శుభకార్యాలకు అనువైన కంచి పట్టు చీరలు వైవిధ్య భరితమైన రంగుల్లో, డిజైన్లలో లభిస్తున్నాయి. అదే విధంగా సరికొత్త ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ, జెంట్స్, కిడ్స్ వస్త్రాలు సైతం అందుబాటులో ఉన్నాయి. షాపింగ్ కోసం ఒకప్పుడు సిటీకి వెళ్ళే బోడుప్పల్ వాసులకు అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని పంచిపెట్టేందుకు ఆర్.ఎస్. బ్రదర్స్ వారి 19వ షోరూమ్ మీకు అత్యంత సమీపంలోకి వచ్చింది.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఎస్. బ్రదర్స్ బోడుప్పల్, ఈ పరిసర ప్రాంతాల వారికి ఈ పత్రికా ప్రకటన మూలంగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తోంది .

## ఇద్దరు రైతుల మధ్య గొడవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వ్యవసాయ భూమికి సంబంధించిన విషయం పై ఇద్దరి మధ్య మొదలైన వాగ్వాదం క్రమంగా ఘర్షణగా మారింది.ఈ ఘటన సంబంధించి బాధితులు అంతమొల్ల గోపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నవాబ్ పేట్ మండలం ముబారక్ పూర్ గ్రామానికి చెందిన అంతమొల్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఉదయం మా పొలం వద్ద గట్టు దాటి పంటను పెట్టారని గ్రామస్తుల సమక్షంలో వెళ్లి చూడడం జరిగింది.అక్కడ ఉన్న అంతమొల్ల ప్రభాకర్ రెడ్డిని మా పొలం గట్టు దాటి ఎందుకు పంటవేశావని ప్రశ్నించగా నాకు అక్కడ వరకు ఉంటుంది అంటూ బూతులు తిట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఇద్దరి మధ్య మొదలైన వాగ్వాదం క్రమంగా ఘర్షణగా మారింది. ప్రభాకర్ రెడ్డి వారి అన్న పైన అదే విధంగా మా అన్న కుమారుల పై దాడి చేసి మిమ్మల్ని చంపేస్తామని బెదిరించడం జరిగిందని ఆరోపించారు.మాకు మా కుటుంబ సభ్యులకు ఈ ఇద్దరి వ్యక్తుల నుండి ప్రాణహాని ఉందని,మాకు రక్షణ కల్పించి మా ప్రాణాలను కాపాడాలని నవాబుపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.



ఈ ఫిర్యాదు పై శనివారం ఎస్సై గిరి,సిబ్బంది సంఘటన జరిగిన స్థలానికి వెళ్లి ఇరువురి ఘర్షణకు సంబంధించిన వివరాలను గ్రామస్తుల ద్వారా తెలుసుకున్నారు.ఈ ఘర్షణకు గల పూర్తి కారణాల పై పోలీసుల విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.

# నగరాభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.**

**ఖాజీపేట దర్గా ఉర్స్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న శనివారం నగరంలో కొనసాగుతున్న, చేపట్టబోయే పలు అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
ముందుగా హనుమకొండ బస్ స్టేషన్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన కమిషనర్, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక సూచనలు చేస్తూ, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం పరిసరాలను సందర్శించి, జేబీఎస్ బస్ స్టేషన్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని స్టేడియం రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా రహదారి విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని
సూచించారు. హనుమకొండ అశోక థియేటర్ ఎదురుగా ప్రతిపాదించిన మల్టీ లెవల్ పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన కమిషనర్, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో నిర్వహించనున్న ఖాజీపేట దర్గా ఉర్స్ ఉత్సవాల నేపథ్యంలో కమిషనర్ వెంకన్న,



దర్గా పీఠాధిపతి అఫ్జల్ బియాబానీ ఖుస్రో పాషాతో కలిసి దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వెలుగులు, రహదారుల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలను ముందస్తుగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి దేవాలయంలో శాకంబరి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు.

**కురుకుల్లా, బేరుండా రూపాల్లో అలంకరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహటరీత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు శాకంభరీ ఉత్సవ నిర్వహణలోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాన్ని అనుసరించి ఉదయం "కురుకుల్లా"గా సాయంకాలం "భేరుండా" గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రమునందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరమునందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను శమింపజేయునని ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు.





# పేదవారికి మనవంతుగా ఒక్కపూటైనా కడుపు నిండా భోజనం అందిద్దాం

**1925 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దాతల సహకారంతో అన్నార్తుల ఆకలి తీరుస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్. ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1925 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా వేములవాడ వాస్తవ్యులు కోడం శ్రీ సాయి హర్ష పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మానాన్న నాగరాజు లత దంపతులు మర్రిపల్లి వాస్తవ్యులు చిరంజీవి పెరుక విఘ్నేష్ పటేల్ పుట్టిన రోజు సందర్భంగా వీరి అమ్మా నాన్న దేవయ్య పటేల్ శ్రీలత దంపతులు చిరంజీవి గుండెల్లి ద్వారకనాథ్ పుట్టిన రోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న విజయ్ కుమార్ నవ్యశ్రీ దంపతులు పుట్టినరోజు సందర్భంగా సిరిసిల్ల వాస్తవ్యులు కూరపాటి శ్రీధర్ శాశ్వతదాత లుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు





# నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**ప్రజలకు నాణ్యమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించాలి**

**జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నూతనంగా బిక్నూర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎస్. అనిల్, రాజంపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా డి. ఆంజనేయులు, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కె. విజయ్, బీబీపేట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర, బాన్సువాడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శిరీష బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులను అభినందిస్తూ, పోలీసు ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి లభించిన గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ప్రతి పోలీసు అధికారి ప్రజలకు బాధ్యతాయుతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు. అదే సమయంలో నేరాల నియంత్రణలో రాజీ పడకుండా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను




మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, ప్రజా భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా భావించి ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులు తమపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఎస్పీతో పాటు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# అభివృద్ధి పనులకు నిధుల విడుదల వేగవంతం చేయాలి.

**బ్యాంకర్లతో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సమీక్ష**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ నగరంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన రుణాల మంజూరును వేగవంతం చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న బ్యాంకర్లను కోరారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో అకౌంట్స్ విభాగం అధికారులు, బ్యాంకు ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించిన రుణాల పురోగతిని కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులపై ఎలాంటి జాప్యం లేకుండా తక్షణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అకౌంట్స్ విభాగంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అవసరమైన పత్రాలను త్వరితగతిన పరిశీలించి, రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు నిధుల కొరత వల్ల ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా బ్యాంకులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. అవసరమైన రుణాలను సకాలంలో విడుదల చేయడం ద్వారా ప్రాజెక్టులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ అకౌంట్స్ అధికారి శివలింగం, ఎస్‌బీఐ బ్యాంక్ ప్రతినిధులు, ఎంఎస్‌ఎంఈ విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# టీపీసీసీ మార్గదర్శకాలపై 14వ వార్డ్ ప్రైమరీ స్కూల్లో అవగాహన కల్పించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, సామాజిక బాధ్యత, గాంధేయ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఇకపై పాలాభిషేకాలు, జలాభిషేకాలు నిర్వహించకుండా, ఆ వనరులను అవసరమైన పేద ప్రజలకు వినియోగించాలని టీపీసీసీ నిర్ణయించిన విషయాన్ని వివరించారు. అలాగే నాయకులకు భారీ పూలమాలలు వేయడానికి జేసీబీలు, బుల్డోజర్లు లేదా ఇతర భారీ యంత్రాలను ఉపయోగించడం పూర్తిగా నిషేధించబడిందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన వనరులను ఆర్భాటాలకు కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరాడంబరత, వనరుల సంరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సేవ అనే విలువలను ప్రతి కార్యకర్త ఆచరణలో చూపించాలని పిలుపునిచ్చారు. పార్టీ మార్గదర్శకాలను ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు.
"ఆర్భాటం కాదు... ఆదర్శం మన కాంగ్రెస్ సంస్కృతి."
"వృథా కాదు... సేవే మన లక్ష్యం."
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ రామ్ శెట్టి హర్షిత,తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు,రాణి, పిడుగు మమత, పంపరి లత, నిత్య,సుగుణ, కవిత, గీత ఉన్నారు.







# గాంధీనగర్‌కు అభివృద్ధి బాట..

**రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులకు ఘనంగా శ్రీకారం**

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో.. డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం**

**నీలగిరి వార్త:**

తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి ఇక మట్టి రోడ్ల కష్టాలకు చెక్ పడనుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి నాయకత్వంలో, కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మాదారం ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, వార్డు సభ్యుడు జంబోజుల ప్రవీణ్, మాజీ మండల యువజన అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్, దేగ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల శ్రీనివాస్, గాంధీనగర్ కాలనీవాసులు సత్యనారాయణ, హరి తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఓరుగల్లు మహానగరంలో శ్రీ జగన్నాథుడి రథయాత్ర.

## ఇస్కాన్ నిర్వాహకులు మురళీ వదన కృష్ణ దాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఓరుగల్లు మహానగరంలో జులై 20వ తేదీన మధ్యాహ్నం ఒకటి గంటల కు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి హనుమకొండ చౌరస్తా, ములుగు రోడ్డు ఎంజిఎం జంక్షన్ ,పోచమ్మ మైదానం యూటర్న్ తీసుకొని ఎంజీఎం జంక్షన్ వెంకటేశ్వర గార్డెన్ వరకు జగన్నాథుడి రథయాత్ర అత్యంత వైభవ వేత్తంగా భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా కీర్తనలు భజనలు నడుమ రథయాత్ర నిర్వహించనున్నట్లు ఇస్కాన్ టెంపుల్ వరంగల్ నిర్వాహకులు మురళి వదన కృష్ణ దాస్ ప్రభు తెలిపారు. ఈ రథయాత్రలో వరంగల్ ట్రై సిటీ ప్రజలు, యువతి, యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని భగవంతుడి కృపాకు, పాత్రులు అయ్యి విజయవంతం చేయగలరని కోరారు. ఈ యాత్రలో పాల్గొన్న భక్తులకు లడ్డు ప్రసాదాలను అందించనున్నట్లు, అదే విధంగా రాత్రి వెంకటేశ్వర గార్డెన్ లో జరిగే ముగింపు కార్యక్రమంలో భక్తి ఉపన్యాసాలతో, పాటు భోజన వితరణ కూడా ఉంటుందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా వరంగల్ మహానగరంలో ఈ జగన్నాథుడి రథయాత్ర ఎంతో ఉత్సాహంగా సాగుతుందని అన్నారు. జగన్నాథుడి రథయాత్ర తో పాటు ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఏకాదశి తదితర పర్వదినాలు అత్యంత వైభవ్వేత్తంగా నిర్వహించడం జరుగుతుందని మురళీవదన కృష్ణ దాస్ ప్రభు మీడియా సమావేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి వర్ధన కృష్ణ దాస్, భూ పవన హరి నామదాసు, చిట్ట హరి గోపాల దాస్, కారుణ్యమయ కృష్ణ దాస్, విజయ్ రఘునాథ దాస్ తదితరులు పాల్గొన్నారు.





# తొలి ఏకాదశి రోజున జరిగే ఉర్సు బీరన్న స్వామి ఉత్సవాలకు.

## వరంగల్ మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావును ఆహ్వానించిన. శ్రీ బీరన్న దేవాలయ చైర్మన్, మరుపల్ల రవి, ధర్మకర్తలు .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తొలి ఏకాదశి మహా పర్వదినం న జరుగు ఉర్సు శ్రీబీ రన్న స్వామి ఉత్సవాలు అతి వైభవంగా జరగడానికి ప్రభుత్వం నుండి అన్ని విధముల పనులు జరుగుటకు తాను చొరవ చూపుతానని మాజీ శాసన మండలి సభ్యులు కొండ మురళీధర్ రావు అన్నారు. శనివారం రోజున ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయం చైర్మన్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో మాజీ శాసనమండలి సభ్యులు కొండ మురళీధర్ రావు కి పూల మొక్కను ఇచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. 25వ తారీకున కురుమ కులస్తుల ఇలవేల్పైన శ్రీ బీ రన్న స్వామి దేవున్నీ దర్శించడానికి వేలాదిమంది భక్తులు వస్తారని 150 బోనాలతో మహిళలు దేవాలయాలకు చేరుకుంటారని దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కొరకు ప్రభుత్వ పరంగా పనులు చేపట్టాలని చైర్మన్ మరుపల్ల రవి మాజీ శాసనమండలి సభ్యులు కొండ మురళీధర్ రావు ను కోరగా పై విధంగా అన్నారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ధర్మకర్తలు మిరియాల కుమారస్వామి, గౌడ కోటేశ్వర్, మరుపల్ల గౌతం, కొలుపుల కోటేశ్వర్, లు ఉన్నారు.



# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

## రైజ్ హర్--2026 మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్, రెడ్ హిల్స్ లో తెలంగాణ ఎస్సీ/ఎస్టీ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎస్ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రైజ్ హర్--26 మహిళా సాధికారత సదస్సు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు ఎల్లప్పుడూ పాజిటివ్ ఎనర్జీతో ముందుకు సాగాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ "పే బ్యాక్ టూ సొసైటీని ప్రతి ఒక్కరిని అలవర్చుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ జాతీయ గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను మరింత బలోపేతం చేస్తూ మహిళల్లో పొదుపు, స్వయం ఉపాధి, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు జీవితాంతం నిత్య విద్యార్థులుగా నేర్చుకుంటూ ముందుకు సాగాలని, ముఖ్యంగా ఎస్సీ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను చాటుకుని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ు+××జ) చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇండస్ట్రియల్ కామర్స్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, ్రవీజు+ూ రవి, ాదీ× లీడ్ డిస్టిక్ మేనేజర్ మూర్తి,వి హబ్ డైరెక్టర్ జావేద్ అక్తర్ షేక్ ,ఖూ×జజ ప్రెసిడెంట్ నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వీధిదీపాల నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలి.

## జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో వీధిదీపాల నిర్వహణ, విద్యుత్ విభాగం పనులు సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్తో కలిసి ఎలక్ట్రికల్ విభాగం పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో వీధిదీపాల నిర్వహణ, పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో తాత్కాలిక విద్యుత్ అలంకరణల ఏర్పాటు, సెంట్రల్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (జజమీూ) బాక్సుల నిర్వహణ, ఎలక్ట్రికల్ మెటీరియల్ సకాలంలో కొనుగోలు, మ్యాన్‌పవర్ వినియోగం, నిర్వహణ పనుల పురోగతిపై కూలంకషంగా సమీక్షించారు. అన్ని ప్రాంతాల్లో వీధిదీపాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, లోపాలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అవసరమైన ఎలక్ట్రికల్ సామగ్రి అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో కొనుగోళ్లు చేపట్టాలని, పండుగల సందర్భంగా తాత్కాలిక లైటింగ్ ఏర్పాట్లను నాణ్యతా ప్రమాణాలతో, సురక్షితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మాధావిలత, రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు అబ్దుల్ గఫూర్, సరిత, రామ్‌కీతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు నీటి సరఫరా బంద్.

## వడ్డేపల్లి చర్చ్ జంక్షన్ వద్ద ప్రధాన పైప్ లైన్ కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హన్మకొండ పరిధి వడ్డేపల్లి చర్చ్ జంక్షన్ వద్ద ప్రధాన పైప్ లైన్ కు మరమ్మత్తు పనులు కొనసాగుతున్న దృష్ట్యా నేడు (ఆదివారం)నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈ ఈ రవి కుమార్ నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా ఇట్టి ఫిల్టర్ బెడ్ పరిధి లోని ప్రాంతాలైన టి ఎన్ జీ ఓ కాలనీ, వికాస్ నగర్, శ్రీనగర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, అమరావతి నగర్, శ్రీ లక్ష్మీ నగర్, స్నేహ నగర్, ఇంద్రా నగర్, ఎన్ జీ ఓ కాలనీ (ఓల్డ్), 16 ఫీట్ల రోడ్డు, సిద్ధార్థ నగర్, సుబేదారి, ఎక్సైజ్ కాలనీ, కలెక్టరేట్, కే ఎల్ ఎన్ రెడ్డి కాలనీ, ఎన్ఐటి, దర్గా, ఖాజీపేట బాపూజీ నగర్, వడ్డేపల్లి, జూలై వాడ, ఎఫ్ సి ఐ కాలనీ, శాయంపేట, శ్రీనివాస కాలనీ, గోపాల్ పూర్ కోమటి పల్లి, పూరి గుట్ట, పోలీస్ కాలనీ, ప్రశాంత్ నగర్, టీచర్స్ కాలనీ ఫేజ్ 1,2 ప్రాంతాల్లో నీటి సరఫరా జరుగదని స్థానిక ప్రాంత వాసులు సహకరించాలని ఈ ఈ కోరారు.



# 48వ వార్డులో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

## మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలి: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని 48వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు (మెంబర్షిప్ రిజిస్ట్రేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను పెద్ద సంఖ్యలో సభ్యులుగా నమోదు చేశారు. అనంతరం మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఉద్దేశించిన పోస్ట్ కార్డులపై మహిళల పేర్లతో సందేశాలు రాసి పోస్టుబాక్స్‌లో వేశారు. అలాగే మహిళా రిజర్వేషన్ అమలుకు మద్దతుగా ప్రధానమంత్రి కార్యాలయం టోల్‌ఫ్రీ నంబర్‌కు మహిళలు ఫోన్ చేసి తమ డిమాండ్‌ను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీ మహిళలకు కూడా సముచిత భాగస్వామ్యం కల్పించి సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో,ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ, పిడుగు మమత,మున్సిపల్ కౌన్సిలర్,రామ్ శెట్టి హర్షిత,తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు,రాణి, పంపరి లత, నిత్య,సుగుణ, కవిత, గీత, కాంగ్రెస్ యూత్ నాయకులు సయ్యద్ ఇమ్రోస్, సయ్యద్ తాహెర్, మరియు కాలనీ మహిళలు ఉన్నారు.









# హఫీజ్‌పేట్ డివిజన్‌లో సర్ కార్యక్రమం పూర్తిస్థాయి విజయవంతంకై కృషి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హఫీజ్ పేట్ సర్ కార్యక్రమం ను విజయవంతంగా నడపాలని డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం కిముఖ్య అతిథులు మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ లు పాల్గొని ఓటర్లకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఇతర ప్రతినిధులు డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్లు , బిఎల్ఓలు , అధికారులు సమావేశం ముఖ్య ఉద్దేశాలు, వ్యూహాలు భవిష్యత్తు కార్యాచరణ సర్ కార్యక్రమాన్ని ఇకపై ఏ విధంగా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రజా భాగస్వామ్యం ఈ ప్రోగ్రామ్‌ను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి, వారికి ఎలా చేరవయ్యేలా చేయాలనే దానిపై వ్యూహాల రచన జరిగింది. అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి సమన్వయంతో కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.



# తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహణ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఈరోజు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ చర్యలు తదితర పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు గుర్తింపు పొందిన బ్యాంకుల ద్వారా రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టడం, అలాగే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు, అందుబాటులోకి తీసుకురావడం పట్ల తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా హెల్త్ కార్డు అమలులో మరింత మెరుగుదల అవసరమని సమావేశం అభిప్రాయపడింది. హెల్త్ కార్డు ద్వారా ఆసుపత్రుల్లో చేరే (ఇన్‌పేషెంట్) సేవలతో పాటు, ఔట్‌పేషెంట్ సేవలను కూడా సమర్థవంతంగా అమలు చేయాలని, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా అవసరమైన బ్రాండెడ్ మందులను ఉద్యోగులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఇటీవల తెలంగాణ ఎన్జీవోల సంఘం నుంచి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన సంఘ నాయకులు, సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారు తమ విధుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, సంఘానికి అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేసి శుభాకాంక్షలు అందించారు.అలాగే ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఇతర ఆర్థిక, సేవా సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలన్నీ దశలవారీగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వంతో సమన్వయం వంటి అంశాల్లో తెలంగాణ ఎన్జీవోల సంఘం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని సమావేశంలో నాయకులు స్పష్టం చేశారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యోగుల గొంతుకగా నిలుస్తున్న " ఉద్యోగుల గోంతుక" పత్రిక బలోపేతం కోసం ప్రతి కార్యవర్గ సభ్యుడు తప్పనిసరిగా రూ. 5,000/- లైఫ్‌టైమ్ మెంబర్‌షిప్ పొందాలని కోరారు. అలాగే రూ. 2,000/- మెంబర్‌షిప్ తీసుకున్న సభ్యులకు మూడు సంవత్సరాల పాటు పత్రికను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తమ తమ విభాగాల్లోని ఉద్యోగులతో సభ్యత్వ నమోదు చేపట్టి, తాము కూడా



తప్పనిసరిగా మెంబర్‌షిప్ పొందాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంలో విశేష కృషి చేసి, ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు కీలక పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా తరపున సమావేశం ఏకగ్రీవంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా సంఘం కార్యదర్శి సంగెం లక్ష్మణరావు జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మహిళా చైర్ పర్సన్ ఇరుమల్ల శారద పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ గంగాధర అధ్యక్షులు కామ సతీష్ మరియు కార్యదర్శి గిరిధర్ రావు జిల్లా నాయకులు గంగారపు రమేష్ గౌడ్ ఓంటెల ప్రసాద్ రెడ్డి భీం రావ్ నగేష్ గౌడ్ శంకర్ యాదవ్ సుధాకర్ రెడ్డి కయ్యం శ్రీనివాస్ దోంత రాజు సునీత శైలజ సుస్మిత విజయ లక్ష్మి కరుణ అస్గర్ అలీ లవకుమార్ శంషుద్దీన్ బల్బీర్ సింగ్ కమలాకర్ రూరల్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ మొగ్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతి నిధి**

కరీంనగర్ లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఈరోజు గో గ్రీన్ పేరుతో వనమాత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణని పచ్చదనంతో అలంకరించి ప్రతి విద్యార్థి ఆకుపచ్చ డ్రస్సులతో వచ్చి చెట్ల పెంపకం వాటి ఉపయోగాల పై చక్కగా నృత్య రూపంలో వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రస్తుతం వాతావరణంలో జరుగుతున్న మార్పులు వాటి యొక్క నివారణ చర్యల గురించి విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రతి విద్యార్థి తన పుట్టినరోజులకు కేకులు కట్ చేయకుండా మొక్కలు నాటాలని ప్రతి ఇల్లు పచ్చదనంతో ఉండేలా చూసుకోవాలని విద్యార్థులతో ప్రమాణాలు చేపించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని ఘనవిజయం చేశారు.



# అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న మెస్ నిర్వాహకుడు పై కేసు నమోదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపాలిటీలోని హోటళ్లపై అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించగా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా గల లక్ష్మీ మెస్ నందు అనుమతి లేకుండా మద్యం తాగిపిస్తూ మెస్ నడుపుతున్నటువంటి వ్యక్తి లింబయోల దిలీప్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా కామారెడ్డి మున్సిపాలిటీ లోని హోటల్లో, మెస్ లలో, దాబాల యందు అనుమతి లేకుండా మద్యం విక్రయాలు జరిగినా మద్యం సేవించుటకు అనుమతించిన కేసులు నమోదు చేయబడతాయి అని ఎటువంటి సమాచారం ఉన్న మాకు తెలియజేయాలని ఎక్సైజ్ సిఐ సంపత్ కృష్ణ తెలిపారు. ఈ దాడులలో సీఐ సంపత్ కృష్ణ , ఎస్సై విక్రంకుమార్, హెడ్ కానిస్టేబుల్ ఫరీద్ మరియు కానిస్టేబుల్స్ రాజు, దినేష్ లు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమగ్ర చర్యలు చేపట్టాలి





### పిహెచ్‌సీ వైద్యాధికారులతో డీఎంహెచ్‌ఓ డాక్టర్ జె. వెంకట్ వీడియో కాన్ఫరెన్స్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య కార్యక్రమాల సమర్థవంతమైన అమలు మరియు క్షేత్రస్థాయి ఆరోగ్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకట్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు మరియు ఏఎన్ఎంల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం, డయేరియా మరియు ఇతర సీజనల్ వ్యాధుల కేసులను ప్రారంభ దశలోనే గుర్తించాలని ఆదేశించారు. గుర్తించిన కేసులకు వెంటనే చికిత్స అందించడంతో పాటు అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని డీఎంహెచ్‌ఓ ఆదేశించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు మత పెద్దలు, కుల పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ సురక్షితమైనదని, బాలికలు మరియు మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఇది ఎంతో ఉపయోగకరమని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన బాలికకు వ్యాక్సినేషన్ అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన మందులు అందించడంతో పాటు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డాక్టర్ రోహిత్, డాక్టర్ మౌనిక, వేణుగోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బావుసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్ సమావేశం

### ముఖ్య అతిథిలుగా సర్పంచ్ యాస్మిన్ ఉపసర్పంచ్ తిక్కల నవీన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున పేరెంట్--టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్యార్థులకు మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు (బైక్‌లు) ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి యాస్మిన్ ఉపసర్పంచ్ తిక్కల నవీన్ పంచాయతీ కార్యదర్శి రాధిక ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చంద్రశేఖర్ రమాదేవి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తిక్కల బాబు, అరె లక్ష్మణ్ , జంగం జాను, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచారెడ్డి గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి ని మాచారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండలంలోని సర్పంచులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో షబ్బీర్ అలీ ఆయనకు అభినందనలు తెలియజేసి, విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం మాచారెడ్డి మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి, ప్రజా సమస్యలను సర్పంచులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న ఆయన సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు ప్రజలతో నిరంతరం మమేకమై గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్, సర్పంచులు కేతావత్ కాంలు, కేలోత్ పద్మ స్వామి, మాలోత్ వసంత శివాలాల్, మాలోత్ సంతోష్, బానోత్ శ్రీరామ్, మాలోత్ రుక్కి చంద్రునాయక్, భూక్యా రాజవ్వ, మరుపాక అంజమ్మ లక్ష్మీరాజం, లావణ్య రాజకుమార్, అనిల్, బన్నీ, సంతోష్ రెడ్డి, లక్ష్మి మల్లారెడ్డి, మమత రమేష్ రెడ్డి, సునీత శంకర్, శిల రవికుమార్, మాన్ సింగ్, సదర్, శ్రీనివాస్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.







# కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో వర్షాకాల వేడుకలు...

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని కట్టారాంపూర్ లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో విద్యార్థుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు "రెయినీ డే వేడుకలు" మరియు మిడిల్ ఢ హై స్కూల్ విద్యార్థులకు "స్కూల్ బోర్డు ఎన్నికలు" ఘనంగా నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు రంగురంగుల రెయిన్‌కోట్లు, గొడుగులతో హాజరై వర్షాకాలానికి సంబంధించిన పాటలు, ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చిన్నారుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఆనందభరితమైన అభ్యాస వాతావరణాన్ని కల్పించింది. అదే రోజు మిడిల్ మరియు హై స్కూల్ విద్యార్థులకు స్కూల్ బోర్డు ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. స్కూల్ హెడ్ బాయ్, స్కూల్ హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్కూల్ ప్యూపిల్ లీడర్, స్పోర్ట్స్ లీడర్, డిసిప్లిన్ లీడర్, కల్చరల్ లీడర్ తదితర పదవులకు విద్యార్థులు ఉత్సాహంగా పోటీ చేసి, తమ ఓటు హక్కును వినియోగించి నాయకులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వం మరియు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గున్నాల అర్చన మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఇటువంటి సృజనాత్మక, ప్రజాస్వామ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు



తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి...

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని తెలుగు దేశం పార్టీ మందమర్రి మండల అధ్యక్షుడు వాసాల సంపత్ కుమార్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం తెలుగు దేశం పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసాల సంపత్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం ద్వారా అందించినట్లు ముఖ్యమంత్రి ద్వారా సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో కోడిపెల్లి రాజన్న, కోండి తిరుపతి, సత్యనారాయణ, మహిళలు ఎండి షరీఫా, జూపాక సంధ్య, సుగుణ, కవిత, రమాదేవి, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు..



# వేములవాడలో విజయవంతంగా ఉచిత కాలేయ పరీక్షా శిబిరం

**లయన్స్ క్లబ్, మాతృశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**150 మందికి ఉచితంగా 'ఫైబ్రోస్కాన్' కాలేయ పరీక్షలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మాతృశ్రీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ సారథ్యంలో, లయన్ నూగూరి వంశీకృష్ణ ప్రత్యేక సహకారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని పేద ప్రజలకు ఖరీదైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావాలనే సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ మరియు స్థానిక మాతృశ్రీ హాస్పిటల్ సంయుక్త సహకారంతో శనివారం పట్టణంలో ఉచిత ఫైబ్రోస్కాన్ (కాలేయ) పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. మాతృశ్రీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ సారథ్యంలో, లయన్ నూగూరి వంశీకృష్ణ ప్రత్యేక సహకారంతో ఈ శిబిరం విజయవంతమైంది. కాలేయ వ్యాధుల నిర్ధారణకు ఎంతో కీలకమైన, ఖరీదైన ఫైబ్రోస్కాన్ పరీక్షలను పట్టణ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 150 మంది రోగులకు ఇక్కడ ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ.. సమాజంలో నిరుపేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ఉచిత ఫైబ్రోస్కాన్ కాలేయ పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉచిత శిబిర నిర్వహణకు లయన్స్ క్లబ్‌తో చేతులు కలిపి పూర్తి సహకారం అందించిన మాతృశ్రీ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్‌కు మరియు లయన్ నూగూరి వంశీకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ బచ్చు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి లయన్ కొమ్మ నటరాజ్, కోశాధికారి లయన్ జనపాల వినయ్, క్లబ్ సభ్యులు మరియు పట్టణ పురప్రముఖులు పాల్గొన్నారు.





# హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆసుపత్రి ఎక్కడ..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అద్దె భవనంలో ఆసుపత్రులు స్థలం ఉన్న కూడా నిర్మాణం లేక అవస్థ పడుతున్న కాలనీవాసులు సంవత్సరాలు గడిచిన కూడా నిర్మాణం లేక శిలాఫలకాలకే అంకితమైన స్థలం మందుబాబులకు అడ్డగా మారిన ఆసుపత్రి స్థలం.. కాలనీ వాసుడు కంతారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కార్పొరేటర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తూ ప్రజలందరికీ అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారని చెప్తున్నారు. స్థలం ఉన్నా అద్దె భవనంలోనే ఆసుపత్రి.. నిర్మాణం ఎప్పుడు? కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆసుపత్రి నిర్మాణానికి స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, అద్దె భవనంలోనే ఆసుపత్రి నిర్వహిస్తున్న పరిస్థితి చర్చకు దారితీస్తోంది. సొంత స్థలం ఉన్నా శాశ్వత భవనం నిర్మించకుండా అద్దె ప్రాంగణంలో వైద్య సేవలు కొనసాగించడంపై స్థానికులు ప్రశ్నలు వ్యక్తం చేస్తున్నారు. అద్దె భవనంలో ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి భవన అనుమతులు, పార్కింగ్, అగ్నిమాపక భద్రతా చర్యలు, రోగులకు అవసరమైన సౌకర్యాలు పూర్తిగా ఉన్నాయా అనే అంశాలను అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. స్థలం ఉన్న చోట త్వరగా ఆసుపత్రి భవనం నిర్మించి మెరుగైన వైద్య సేవలు అందించాలని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు కోరుతున్నారు. అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి..

**- దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠిన చర్యలు.**

**- మొబైల్ దొంగల సమాచారమిస్తే ప్రశంసాపత్రంతో సత్కారం .**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే.**

**నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి**

మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్చేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు. ఈ సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్చేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరఫున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దొంగిలించ బడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టార్ లలో ఎక్స్చేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయించాలని, తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచించారు. ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికవరిలో దక్షిణ భారతదేశంలో మొదటి





స్థానం,రాష్ట్రంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియంత్రించవచ్చని తెలిపారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే జఋ×= పోర్టల్ (https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్పీ వెంట ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్, మొబైల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాన్ని ఆపాలి

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి అందజేసిన కౌన్సిలర్ జావీద్**

**తాండూరు , జూలై 18 :**

తాండూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 130లో లో కొనసాగుతున్న నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ శనివారం మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ జావిద్ కమీషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు తాండూర్ మున్సిపాలిటీ కార్యాలయం ముందుభాగంలో ఉన్న సర్వే నంబర్ 130 లో సుమారు 36 గుంటల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ నిర్మాణం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుటనే జరుగుతున్నప్పటికీ, రాత్రి సమయంలో గోప్యంగా పనులు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.వెంటనే అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆక్రమించిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారుబాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి ని వివరణ కోరగా సర్వే నెంబర్ 130లో అనుమతులు ఉన్నాయా లేదా అనేది విచారణ జరిపి చర్యలు తీసుంటామని తెలిపారు. టీపీఓ ద్వారా సైట్ విజిట్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. తాండూరు మండల తాసిల్దార్ తారసింగ్ ను సంప్రదించగ సర్వే నంబర్ 130 లో 34 గుంటలు ప్రభుత్వ భూమిగానే ఉందన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సూచించినట్లు పేర్కొన్నారు.





# ఏఐటీయూసీ కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గుడ్డుకు బదులు అరటిపండు పల్లి పట్టి ,గ్యాస్ నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే సప్లై చేయాలని డీఈఓ కు వినతి.

ఏఐటీయూసీ కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య , ఎండిఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి మాట్లాడుతూ, పౌష్టికాహారంలో భాగంగా మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు కోడి గుడ్డు పెట్టాలని నిబంధన ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. కానీ బహిరంగ మార్కెట్లో కోడిగుడ్డు ధర 9 రూపాయలు ఉండటంతో ఒక విద్యార్థికి గుడ్డు పెట్టాలంటే మూడు రూపాయలు అదనంగా ఏజెన్సీ నిర్వాహకులపై పడుతుందని ఇప్పటికే బిల్లులు రాక అవస్థలు పడుతున్న కార్మికులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చిన్నంగా తయారైందని అన్నారు. కావున విద్యార్థులకు కోడిగుడ్డుకు బదులు అరటిపండు లేదా పల్లి పట్టి పెట్టడానికి అవకాశం కల్పించాలని కోరారు. మరియు నిత్యవసర వస్తువులు గ్యాస్ కోడిగుడ్లు ప్రభుత్వం సప్లై చేయాలని, ప్రభుత్వము 10,000 వేతనం ఇస్తానని అన్నది కార్మికులకు ఇవ్వాలని ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగినది. పై అంశాలపై సానుకూలంగా స్పందించిన డిఈఓ కోడిగుడ్డుకు



బదులుగా అరటిపండు పెట్టాలని ఆదేశిస్తామని ఏజెన్సీ విషయమై హెడ్మాస్టర్ తో చర్చిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ బాలరాజు, దశరథ్ , సాయిలు దుర్గయ్య, స్వరూప, లక్ష్మి, సరిత కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన.. పంట వైవిధ్యమే రక్షణ: ఏఈఓ రాకేష్

## కాసిపేట్ గ్రామంలో రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలపై సూచనలు

నీలగిరి వార్త

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కిష్టంపేట క్లస్టర్ పరిధిలోని కాసిపేట్ గ్రామంలో రైతులకు ఎల్ నినో ప్రభావం, పంట వైవిధ్యం అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ రాకేష్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అధిక నీటి అవసరం ఉన్న వరి వంటి పంటలకు బదులుగా కంది, పెసర, మినుము, శెనగ, జొన్న వంటి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించడంతో పాటు సేంద్రియ ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా, పంట రుణాలు, విత్తన సబ్సిడీ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో పంటల వైవిధ్యమే సమర్థవంతమైన మార్గమని, దీనివల్ల రైతుల నష్టాలు తగ్గి ఆదాయం స్థిరంగా ఉండే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొని పంటల ఎంపిక, సాగు పద్ధతులపై అధికారుల నుంచి సూచనలు, సలహాలు పొందారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిగా పుట్టపాగ వెంకటస్వామి ఎన్నిక

## - ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక

నీలగిరి వార్త

నాగర్ కర్నూల్ వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సొసైటీ ఎన్నికల అధికారి సి,నారాయణరెడ్డి,యం,సందీప్ ల ఆధ్వర్యంలో సింగిల్ విండో సమావేశ భవనంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. 11 మంది డైరెక్టర్లకు గాను ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కాగా అధ్యక్షుడిగా పుట్టపాగ వెంకటస్వామి, ఉపాధ్యక్షుడిగా మునగాల చంద్రశేఖర రావు, ప్రధాన కార్యదర్శిగా కందికొండ మోహన్, ట్రెజరర్ గా సురేష్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా కేఎస్ సురేష్, ఖానాపురం ప్రదీప్, రాజేష్ కుమార్ గౌడ్, గబ్బి సత్యనారాయణ,మహమ్మద్ దర్వేష్, కొండ కింది మాధవరెడ్డి, తిప్పర్తి విజయ్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 25 మంది సొసైటీ సభ్యులకు గాను 20 మంది ఈ ఎన్నికలలో హాజరయ్యారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా అందరితో కలిసి ముందుకు వెళ్తానని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పుట్టపాగ వెంకటస్వామి అన్నారు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఆయన మాట్లాడుతూ గత సొసైటీ ఆధ్వర్యంలో 80 శాతం పనులు ముందుకు తీసుకొని వెళ్లారని కొత్తగా ఏర్పడ్డ కమిటీ అందరి సహకారంతో ముందుకు వెళ్లి జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. ఘన సన్మానం నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు పుట్టపాక వెంకటస్వామి తోపాటు నూతన కార్యవర్గ సభ్యులను తాజా మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అహ్మదుల్లా ఖాన్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ అధ్యక్షుడు అహ్మదుల్లా ఖాన్ , గత సొసైటీ సేవలను సొసైటీ సభ్యులు కొనియాడారు. ప్రధానంగా సొసైటీకి స్థలాన్ని సాధించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను 80% పూర్తి చేయడం జరిగిందని, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 15 సంవత్సరాలు సేవలు అందించిన అహ్మదుల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి దినకర్ రావు, జెమిని సురేష్, సురేష్ రావు, సొసైటీ సభ్యులను, జెర్నలిస్టుల సంక్షేమం కోసం సీనియర్ జర్నలిస్టుల సహకారం పై ప్రత్యేకంగా అభినందిస్తూ వారినీ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళుతూ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు సాధించే విధంగా కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.



# ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలి: ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

## =WS, మిషన్ భగీరథ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం

## తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

## పైప్‌లైన్ లీకేజీలు, నీటి వృథాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన

నిజామాబాద్ జూలై 18 నీలగిరి వార్త

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో =ఔా, మిషన్ భగీరథ ఇంజనీర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. వర్షాకాలంలోనూ తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించిన ఎమ్మెల్యే, మిషన్ భగీరథ పైప్‌లైన్‌లలో లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యలు ఎక్కడా లేకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.మరమ్మత్తులు అవసరమైన చోట వెంటనే పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు.నీటి వృథాను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే భూగర్భ జలమట్టం పెరిగేలా నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.తాగునీటి సరఫరాలో సమయపాలన పాటించాలని, ప్రతి గ్రామానికి నిర్ణీత సమయానికి నీటిని అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యతపై నిరంతరం క్వాలిటీ చెకింగ్ నిర్వహించాలని, శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకులను గుర్తించి తగిన మరమ్మత్తులు చేయాలని సూచించారు. ప్రమాదకర స్థితిలో ఉన్న వాటర్ ట్యాంకులను వెంటనే డిస్మెంటల్ చేసి ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా చూడాలని అన్నారు.ప్రజల నుంచి తాగునీటి సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులకు ఎలాంటి పరిపాలనా లేదా సాంకేతిక సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే తాగునీటి సరఫరాలో అలసత్వం, నిర్లక్ష్యం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో =WS (మిషన్ భగీరథ) ఈఈలు కే. రాకేష్, నరేష్ బాబు, డీఈఈలు నవీన్ రెడ్డి, కౌశిక్, వెంకటేశ్వర్ గౌడ్, ఏడు మండలాల ఏఈఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి





## ఇందల్వాయి అభివృద్ధికి ప్రత్యేక చొరవ

## ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.23 లక్షల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

## సామాజిక సంఘాలు, దేవాలయాల అభివృద్ధికి నిధుల మంజూరు

నిజామాబాద్ జూలై 18 నీలగిరి వార్త:

గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ాణఖీ) నిధుల కింద రూ.23 లక్షల విలువైన ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ నేతృత్వంలో గ్రామ సర్పంచ్, లోకాని గంగామణి- గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందల్వాయి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మరిన్ని అర్హులకు ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎస్‌డీఎఫ్ నిధుల కింద ముదిరాజ్ సంఘం అభివృద్ధికి రూ.5 లక్షలు, కుమ్మరి సంఘానికి రూ.5 లక్షలు, ఇందల్వాయి శ్రీ రామాలయం ప్రాంగణంలో కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్ నిర్మాణానికి రూ.10 లక్షలు, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు .ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, దేవాలయాలు, సామాజిక భవనాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ముదిరాజ్, కుమ్మరి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం



## -- దోస్త్ స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ విడుదల

నీలగిరి వార్త

కరీంనగర్: 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ స్పెషల్ ఫేజ్ షెడ్యూ ల్ విడుదలైనట్లు ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటాన మస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీఏతో ఎ అవకాశానిచా రు. జూలై 20 నుంచి 26 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు, జూలై 20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జూలై 30న సీట్ల కేటాయింపు జరగనుండగా, జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్, జూలై 31 నుంచి ఆగస్టు 1లోపు ఒరిజినల్ చేయాలని సూచించారు. మూడు విడతల్లో ప్రవేశం పొందని విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండానే స్పెషల్ ఫేజ్‌లో పాల్గొనవచ్చని, కొత్తగా నమోదు చేసుకునేవారు రూ.400 ఫీజు చెల్లించా లని తెలిపారు. నిర్ణీత గడువులో రిపోర్ట్ చేయని పక్షంలో కేటాయించిన సీటు రద్దు అవుతుందని హెచ్చరించారు.



# ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

నీలగిరి వార్త

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో 67వ బూత్‌కు చెందిన బీఎల్ఓ సమక్షంలో ఎస్ఐఆర్ ఫారంలో వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం వాటిని డిజిటల్ విధానంలో ధ్రువీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఓటరు జాబితా తప్పులులేకుండా రూపొందించేందుకు సహకరించాలని మేయర్ కోరారు. కార్యక్రమంలో బీఎల్ఓతో పాటు జీపీఓ పరశు రాములు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ మహిళా కళాశాలలో యూపీఎస్సీ





## --ఐఏఎస్ అవగాహన సదస్సు

నీలగిరి వార్త

ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ ౘ పీజీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన అమిగోస్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో అమిగోస్ అకడమిక్ డైరెక్టర్ మధుసూదన్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జి.హెచ్.పి. రాజు, ట్రైనర్ వినీల్ రెడ్డి పాల్గొని విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తే అత్యున్నత స్థాయికి చేరుకోగలరని, ఈ విద్యా సంవత్సరం నుంచి ఆల్ఫోర్స్‌లో యూపీఎస్సీ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మధుసూదన్ మాట్లాడుతూ వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ ప్రణాళికా బద్ధంగా సిద్ధమైతే సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించవచ్చ న్నారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జి.హె చ్.పి. రాజు సివిల్ సర్వీసెస్ పరీక్షా విధానం, సిలబస్, ప్రిపరేషన్ వ్యూహాలు, కరెంట్ అఫైర్స్, రచనా నైపుణ్యం, స్వీయ క్రమశిక్షణ, నైతిక విలువల ప్రాధాన్యంపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థినుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, సివిల్ సర్వీసెస్‌ను ప్రజాసేవకు గొప్ప అవకాశంగా భావించి పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మూడు రోజుల ఉచిత జనరల్ మెడిసిన్ మెగా ఆరోగ్య శిబిరం

నీలగిరి వార్త

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ ౘ డయాబెటాలజిస్ట్ డా. ఎన్. రాజి రెడ్డి (వీదీదీూ, ఱచీదీ) గారి సేవలతో జూలై 21, 22, 23 తేదీలలో ప్రత్యేక ఉచిత జనరల్ మెడిసిన్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ శిబిరంలో మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), థైరాయిడ్ వ్యాధులు, వైరల్ జ్వరాలు, సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు, సలహాలు మరియు అవసరమైన చికిత్స అందించబడుతుంది. ఆరోగ్య శిబిరంలో భాగంగా సీబీపీ (జదీూ), రక్తంలో చక్కెర పరీక్ష (=దీూ/ఎదీూ), సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారు. అలాగే లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, హెచ్‌బీఏ1సీ (ఎపౌా1ఛ) వంటి ముఖ్యమైన రక్త పరీక్షలపై 50% ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నారు. మధుమేహం, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధులు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోయినా, నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కంటి చూపు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స పొందాలని సూచించారు. ఈ శిబిరం జూలై 21, 22, 23 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట క్రాస్ రోడ్, ఆరెపల్లి, వరంగల్ లో నిర్వహించబడుతుంది. ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.



# అభివృద్ధి పనులను నాణ్యతతో తొందరగా పూర్తి చేయాలి.





## రామగుండం కార్పోరేషన్ నగరం మేయర్ మహంకాళి స్వామి

నీలగిరి వార్త

అభివృద్ధి పనులు నాణ్యత తో త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని ఇంజనీరింగ్ అధికారుల ను , కాంట్రాక్టర్ లను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశి ంచా రు నాలుగవ డివిజన్ గంగా నగర్ లో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యా లయ శీ వద్ద డి ఎం ఎఫ్ టి నిధులు రూ 50.00 లక్షలతో ప్రతిపాదించిన సి సి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజుతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు లేక వర్షా కాలంలో తమ లారీ లు బురదలో కూరుకుపోతున్నాయని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మెమో రాండ ం సమర్పించిన వెంటనే ఎం ఎల్ ఎ స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిం చవల్సిం దిగా ఆదేశాలు జారీ చేశారని అన్నారు . అయితే వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత ల కారణంగా రోడ్డుకు పగుళ్లు వస్తాయ ని పని ప్రారంభించలేదని అన్నారు . ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గిన కారణంగా ఎం ఎల్ ఎ ఆదేశాలననుసరించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో మంజూరైన సుమారు రూ 70.00 కోట్ల రూపా యల తో రోడ్లు , కాలువల నిర్మాణ పను లు ప్రతిపాదించామని , రాబోయే రెండు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రణాళి కా బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ముందు శీటామని అన్నారు . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎ.ఇ.మీర్, లారీ అసోసియేషన్ ప్రతినిధు లు పాల్గొన్నారు.

# సోనం వాంగ్చుక్ దీక్షకు టీఆర్పీ జిల్లా శాఖ మద్దతు.





నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో సోన ం వాంగ్చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ శనివా రం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీుా)ని పూర్తిగా రద్దు చేసి, దాని స్థానంలో లినేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ (చీఛఱశీఋశ్రీ జుసబఛ్ఱశీఅ జశీఎఎఱంంఱశీఅ)ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హక్కుల నేత, శాస్త్రవేత్త సోనం వాంగ్చుక్ గత 20 రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తు న్నారని తెలిపారు. ఆయన ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన “చలో సంసద్” పిలుపునకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. ఆయన పిలుపు మేరకు భూపాలపల్లిలో ఈ సంఘీభావ ర్యాలీ నిర్వహించి, సోనం వాంగ్చుక్ డిమాండ్లకు టీఆర్పీ పూర్తి మద్దతు ప్రకటించినట్లు రవి పటేల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధి, కార పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్ పూర్తి చేసుకున్న నాగారం

నీలగిరి వార్త.

కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలోగల నాగారం సర్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. పోలింగ్ బూత్ నెం–57 నందు గల మొత్తం ఓటర్లు–896 గాను 834 డిజిటలైజేషన్ చేయబడినవి మిగిలిన –62 లో మరణించినవి –18, డబుల్ ఓట్లు –14, షిఫ్టెడ్ –32. మరియు లింగాల పోలింగ్ బూత్ నెం–58 నందు గల మొత్తం ఓటర్లు –646 గాను 598 డిజిటలైజేషన్ చేయబడినవి మిగిలిన 48 లో మరణించినవి –10, డబుల్ ఓట్లు –06, షిఫ్టేడ్ –32 ఇట్టి సర్ ప్రక్రియను పూర్తిచేసిన బి ఎల్ వో సూపర్వైజర్ డి. సతీష్ కుమార్, బి ఎల్ ఓ లు దొంత.అమల, బూస.రేణుక ను గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో బి ఎల్ ఏ లు వోడ్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, పెండ్లి.నారాయణ, మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ అల్లి రామ్మోహన్ పాల్గొన్నారు



# సినిమా వార్తలు

## రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

### ఆర్17 పట్టాలకెక్కనుందని ప్రచారం

ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.



## రష్మిక మందన్న సక్సెస్‌కు అదే కారణం.

## బృందా మాస్టర్ ప్రశంసలు



మైసా చిత్రంలో నటిస్తున్న రష్మిక మందన్న

ఈ సినిమాలో ఓ పాట కొరియోగ్రాఫ్ చేస్తున్న బృందా మాస్టర్

రష్మిక కష్టం, ప్రిపరేషన్ అద్భుతమని ప్రశంస

అంకితభావమే ఆమె విజయానికి కారణమన్న మాస్టర్ఎంత నొప్పితో ఉన్నా ఫోకస్ మాత్రం తగ్గదని వెల్లడిఇలాంటి హీరోయిన్లు అరుదుగా ఉంటారని ప్రశంసస్టార్ హీరోయిన్ రష్మిక మందన్న అంకితభావమే ఆమె విజయానికి ప్రధాన కారణమని ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ ప్రశంసించారు. ప్రస్తుతం దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న 'మైసా' చిత్రంలోని ఓ పాటకు కొరియోగ్రఫీ చేస్తున్న ఆమె.. రష్మిక పనితీరుపై సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టు చేశారు."రిహార్సల్స్ నుంచి షూటింగ్ వరకు నువ్వు పడిన కష్టం, ప్రిపరేషన్ అద్భుతం. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. ఇంత క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడే తత్వం ఉన్న హీరోయిన్‌ను చాలా అరుదుగా చూశాను. నేను చెప్పిన ప్రతి కరెక్షన్‌ను చిరునవ్వుతో స్వీకరించి వెంటనే అమలు చేశావు. నొప్పిలో ఉన్నా నీ ఫోకస్ ఏమాత్రం తగ్గదు. ఈ సినిమా కోసం నువ్వు చేసిన శ్రమ ప్రేక్షకులకు తెరపై స్పష్టంగా కనిపిస్తుంది" అంటూ బృందా మాస్టర్ రాసుకొచ్చారు.'మైసా' చిత్రంలో రష్మిక ఓ గోండ్ గిరిజన యువతి పాత్రలో కనిపించనుంది. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కూడా సవాల్ విసిరే ఈ పాత్రపై ఇప్పటికే ఆసక్తి పెరిగింది. ఈ సినిమాలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం జేక్స్ బిజోయ్ అందిస్తుండగా, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రియాంకచోప్రా బర్త్‌డే

### విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల

మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.




## ఓటిటిలోకి బాలన్..ది బాయ్







'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ – ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ – ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

## ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

### ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్

రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికాఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పోస్టర్ అభిమానులను కూరుఉన్న హైర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఇప్పటికే 'ఫౌజీ' సృష్టిస్తున్న సంచలనం చూస్తుంటే, ఈ సినిమా కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో స్పష్టంగా తెలుస్తోంది.




## చిరంజీవికి పెళ్లికార్డు అందించిన బండ్ల గణేశ

కుమార్తె జనని వివాహానికి మెగాస్టార్ చిరంజీవిని ఆహ్వానించిన బండ్ల గణేశ్

చిరంజీవి తనకు అన్నయ్య లాంటి వారని బండ్ల గణేశ్ భావోద్వేగ ట్వీట్

ఆగస్టు 16న హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో జనని వివాహం



ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ తన కుమార్తె జనని వివాహ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి దంపతులను సాదరంగా ఆహ్వానించారు. శనివారం చిరంజీవి నివాసానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన బండ్ల గణేశ్, ఆగస్టు 16న జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ చిరంజీవి, సురేఖ దంపతులకు వివాహ పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా బండ్ల గణేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ ఒక పోస్ట్ చేశారు. "నేను చిత్ర పరిశ్రమలోకి రావడానికి స్ఫూర్తినిచ్చిన అన్నయ్య చిరంజీవి గారి ఆశీస్సులు లభించడం ఎంతో ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. చిరంజీవితో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఒఝుఖఅఋబతీఝుఖఝుఖఎ అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజ చిలుకూరితో జరగనుంది. ఆగస్టు 16న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో ఈ పరిణయ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే మే నెలలో జరిగిన నిశ్చితార్థం, పసుపు కుంకుమ కార్యక్రమాలకు చిరంజీవి, చంద్రబాబు సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.